క్లుప్తంగా

ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండల పరిషత్ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మోడల్ హౌస్ నిర్మాణానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో శివాజీ, నాయకులు ఉప్పునూతుల శ్రీనివాస్ గౌడ్, ములాకిడి శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెరియర్ గైడెన్స్‌పై అవగాహన



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం కెరియర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. హైదారబాద్‌కు చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ సంయుక్త ఆధ్వర్యంలో (ఎంఎస్ఎంఈ) చీఫ్ రిసోర్స్‌పర్సన్ కోటేష్, జీ శ్రీనివాస్‌లు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు చిన్న పరిశ్రమలకు లోన్ ఏవిధంగా తీసుకోవాలని, దాన్ని మార్కెటింగ్ నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. చంద్రిక, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు వినతి

నవీపేట : పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల వాసులు బుధవారం ఎంపీ అర్వింద్‌కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించినట్లు నాయకులు పేర్కొన్నారు. యంచ గ్రామంలోని గోశాల షెడ్డుతో పాటు మహంతం, అభంగపట్నం, కోస్లీలలో కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. బీజేపీ నాయకులు ద్యాగసరిన్, ఆనంద్, పిల్లి శ్రీకాంత్, రాజేందర్‌గౌడ్, సాయన్న, రాము, బూనాది ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలి



బోధన్ : ఎడపల్లి మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ ప్రమాదాలు–జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యుత్ శాఖ ఏడీఈ నగేశ్ కుమార్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యుత్ పరికరాలను వినియోగించాలని సూచించారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ సంబంధించిన పనులను సొంతంగా చేసుకోకూడదని తెలిపారు. సమస్యలుంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలన్నారు. ఎడపల్లి ఏఈ కిషోర్, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, లైన్‌మన్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో పిప్రి ఉపాధ్యాయుడి ప్రతిభ



పెర్కిట్(ఆర్మూర్) : తమిళనాడులోని మధురైలో నాలుగు రోజుల క్రితం నిర్వహించిన సాహిత్య అంతర్జాతీయ సదస్సులో ప్రశంసలు అందుకున్నట్లు ఆర్మూర్ మండలం పిప్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు బాదరవేణి నాగరాజు బుధవారం తెలిపారు. సదస్సులో తాను 'విశ్వర్షి వాసిలి కవితాత్మికలు–పరిశీలన' అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించినట్లు వెల్లడించారు. అలాగే ఢిల్లీ విశ్వ విద్యాలయం భారతీయ భాషల విభాగ ప్రొఫెసర్ గంపా వెంకటరామయ్య నుంచి సత్కారం అందుకున్నట్లు తెలిపారు.

జీవాలకు టీకాలు వేయించాలి

- గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలి
- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్: పశువుల ఆరోగ్య రక్షణకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. జాతీయ పశువ్యాధుల నివారణ, ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని మున్సిపల్ నాలుగో వార్డు పరిధిలోని నర్సాపూర్‌లో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నిరోధక టీకాల కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. దూడలకు నట్టల నివారణ మందులను వేశారు.పశుపోషకులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పశువులు గాలికుంటు వ్యాధిబారిన పడకుండా ముందస్తుగా నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలన్నారు.



బోధన్ పట్టణంలోని నర్సాపూర్‌లో నట్టల నివారణ మందు వేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

మాక్లూర్/వేల్పూర్/వర్ని/కమ్మర్‌పల్లి/నవీపేట/పెర్కిట్/బాల్కొండ/రుద్రూర్ : మాక్లూర్ మండలంలోని కృష్ణనగర్, మాక్లూర్ గ్రామాలలో మండల పశువైద్యాధికారి ఉమా సహేర్ ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు మండల వెటర్నరీ డాక్టర్ సంతోష్‌రెడ్డి గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కమ్మర్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్‌రావు ప్రారంభించి మాట్లాడారు.నవీపేట మండలం అనంతగిరి, ధర్మారం గ్రామాలలో పశువులకు వైద్యులు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఆర్మూర్, ఆలూర్ మండల పశు సంవర్ధక శాఖ అధికారులు లక్కం ప్రభాకర్, సందీప్ పలు గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో పశువులకు బాల్కొండ పశు వైద్యాధికారి గౌతం రాజు టీకాలు వేశారు. రుద్రూర్ మండలంలోని సిద్దాపూర్ క్యాంపులో పశు వైద్యాధికారి సంతోష్ రెడ్డి పశువులకు టీకాలు వేశారు.



కృష్ణనగర్‌లో.. పశువైద్యుడు ఉమా సహేర్



జాన్కంపేట్‌లో .. వైద్యుడు సంతోష్‌రెడ్డి



ఆర్మూర్ మున్సిపల్‌పరిధిలోని మామిడిపల్లిలో..

గెలుపు ఓటములు సహజం



విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న అధికారులు

ఆర్మూరటౌన్: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మున్సిపల్ కమిషనర్ రాజు, పాఠశాల పూర్వవిద్యార్థి డీఎస్పీ (వీఆర్) మదనం గంగాధర్ అన్నారు. పట్టణంలోని బాలుర పాఠశాలలో 69వ ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజాగంగారాం, కన్వీనర్‌గా నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ, మల్లేశ్ గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి బి. పవన్ కుమార్, తెలంగాణ పీఈటీఏ సంఘ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, టీజీ పీఈటీఏ జిల్లా అధ్యక్షుడు బి. గోపిరెడ్డి , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్రీడకారులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

వర్ని: స్థానిక సీహెచ్‌సీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు వైద్యాధికారిని పద్మజ కు వినతి పత్రాన్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, మండల ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు సురేష్, దేవి సింగ్, గంగాధర్, సుమన్, మాధవి, నర్సింగ్, సాయిలు తదితరులున్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

వర్ని : ప్రతి గ్రామపంచాయతీలో ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు సూచించారు. బుధవారం వర్ని మండల కేంద్రంలో చందూరు, మోస్రా, వర్ని, రుద్రూరు, కోటగిరి, పోతంగల్ మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంటలు చేతికి వచ్చినందున రైతుల వద్ద డబ్బులు ఉండడంతో అధికారులు ఇంటి పన్నును వసూలు చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి వ్యాపారస్తునికి వృత్తి వ్యాపారాలు లైసెన్సు ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీలో పని చేసే కార్మికులకు యాక్సిడెంట్ ,జనరల్ ఇన్సూరెన్సు చేయించాలన్నారు. వర్మి కంపోస్ట్‌తో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆరు మండలాల ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్పీవో నాగరాజు

కాలేజీపై చర్యలు తీసుకోవాలని వినతి

ఖలీల్‌వాడి: బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని డీఐఈవో రవికుమార్‌కు టీవీయూవీ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రమావత్ లాల్ సింగ్, టీజీవీపి జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కల్యాణ్ రామ్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల హాస్టల్లో చదివే విద్యార్థి తప్పిపోయారని, కాలేజీ యాజమాన్యం సౌకర్యాలను కల్పించకపోవడంతోనే విద్యార్థులు హాస్టల్ నుంచి వెళ్లిపోతున్నట్లు ఆరోపించారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అఖిల్ వెంకటేష్ పాల్గొన్నారు.



డీఐఈవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తినుబండారాలను అంటగట్టడం సరికాదు

అర్మూర్/కమ్మర్‌పల్లి : దేశాయ్ బీడీ ఫ్యాక్టరీకి చెందిన కార్మికుల నిలువు దోపిడీని యాజమాన్యం నిలిపివేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ముత్తన్న డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వెయ్యి బీడీలకు రూ. పది తక్కువ ఇస్తూ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. దీపావళి సందర్భంగా బీడీ యజమాన్యం తినుబండారాలైన కురుకురే, స్వీట్లు, కారా ప్యాకెట్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని బలవంతం చేయడం సరికాదన్నారు. ఈ విధానాలను మానుకోకపోతే ఈ నెల 16వ తేదీన రేంజ్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నజీర్, శ్రీనివాస్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమ్‌గల్ పట్టణంలో నిర్వహించిన బీడీ కార్మికుల సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే. రాజేశ్వర్ మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎస్.ముత్తన్న

ముర్రుపాలు అమృతంతో సమానం

వర్ని (మోస్రా): పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని బోధన్ సీడీపీవో పద్మజ వెల్లడించారు. బుధవారం మోస్రా మండల కేంద్రంలో వర్ని, చందూర్, మోస్రా మండలాల అంగన్వాడీ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మోస్రా తహసీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో నాగనాథ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు సావిత్రి, సుమలత పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలను పూడ్చాలి

బోధన్‌టౌన్(బోధన్) : కుళాయి బిల్లులు వసూలు చేసి బల్దియా కార్యాలయంలో నమోదు చేయని సిబ్బందిపై చర్యలకు సిఫార్సు చేస్తానని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని హనుమాన్ టేకిడీ, పాత పోస్టాఫీసు, ఆజాంగంజ్‌లోగల రోడ్లను బుధవారం ఆయన పరిశీలించారు. తక్షణమే రోడ్లపై గల గుంతలను పూడ్చాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017నుంచి బల్దియా పరిధిలోని వార్డుల్లో కుళాయి బిల్లులు వసూలు చేసిన సిబ్బంది, బిల్లు వసూలు వివరాలను బల్దియా కార్యాలయంలో నమోదు చేయలేదని విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.వారిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని ప్రకటించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 194 జీవో కింద నిరుపేదలకు ఇళ్లు కేటాయించామని, ఇంకా 630 ఇళ్లు ఇవ్వాల్సి ఉందని వారం రోజుల్లో కలెక్టర్, సబ్ కలెక్టర్, కమిషనర్ ఇచ్చే విధంగా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు కేటాయించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మోయినొద్దీన్, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నవీన్, నాయకులు శరత్ రెడ్డి, దాము, ఎల్లం, తదితరులున్నారు.



బోధన్‌లోని హెడ్ పోస్టాఫీసు వద్ద రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

పల్లె పల్లెకు న్యాయవిజ్ఞానం ప్రచారం

- జిల్లా అదనపు జడ్జి శ్రీనివాస్
- బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు

బోధన్‌రూరల్ : రాజ్యాంగ చట్టాల విషయ పరిజ్ఞానం ప్రజలకు తెలియజేయడానికి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కృషి చేస్తుందని నిజామాబాద్ జిల్లా అదనపు జడ్జి టి. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామంలో న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. సమాచార హక్కు చట్టమంటే ప్రజలకు దాఖలైన హక్కుల పత్రమేనని వివరించారు. సివిల్ దావాలో భూ సంబందిత గుర్తింపు అధికారికంగా ఉండాలన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడటానికి విత్తనాల చట్టం ఉపయోగకరంగా ఉందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చట్టాలను అనుసరించాలని జడ్జి శ్రీనివాస్ అన్నారు. నాగన్ పల్లి ఆదర్శ పల్లెగా విలసిల్లాలని ఆ దిశగా న్యాయసేవ అధికార సంస్థ తనవంతు ప్రచారాలు చేస్తుందని జడ్జి శ్రీనివాస్ తెలిపారు. న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతు ప్రతి పౌరునికి చట్టాల ప్రతిఫలాలు చేరే విధంగా సంస్థ శ్రమిస్తుందని తెలిపారు. బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయసేవ సంస్థ ప్రచారోద్యమానికి పోలీస్ శాఖ తనవంతు సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్యామ్ రావు, సమ్మయ్య, బోధన్ మండల న్యాయసేవ సంస్థ సభ్యుడు హన్మంత్ రావు, న్యాయవాది ఆశ నారాయణ,బోధన్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిబాబు, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి అజార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గౌసోద్దీన్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, పారా లీగల్ వాలంటీర్స్ పద్మ సింగ్, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు జడ్జి శ్రీనివాస్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన గుగ్లోత్ మహేశ్ అనే విద్యార్థి అండర్ –17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ కల్లెడ నగేశ్ బుధవారం తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో మహేశ్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వెల్లడించారు. గురువారం నుంచి రంగారెడ్డి జిల్లాలో జరిగే 69వ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటాడని వివరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్‌తో పాటు, పీడీ నగేశ్‌ను ఎంఈవో ఆంధ్రయ్య సత్కరించారు. ఉపాధ్యాయులు బంతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పిప్రిరోడ్డులో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి బి. జస్వంత్ అండర్ –17 ఎస్‌జీఎఫ్ వాలీబాల్ విభాగంలో ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ సాయన్న తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచి టీం కెప్టెన్‌గా బి. జస్వంత్ ఎంపికయ్యాడన్నారు. జస్వంత్‌ను పాఠశాల వైస్ ప్రిన్సిపల్ చక్రపాణి, ఉపాధ్యాయులు, గంగాధర్, రాజేశ్వర్, పీడీ జ్ఞానేశ్వర్, రాజేందర్‌లు అభినందించారు.



చౌట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మహేశ్‌ను సత్కరిస్తున్న ఎంఈవో



జస్వంత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సాయన్న

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జే గణేశ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నరేందర్ రావు బుధవారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్–17 వాలీబాల్ పోటీల్లో గణేశ్ అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం నరేందర్ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

వేల్పూర్ నుంచి కబడ్డీ పోటీలకు..

వేల్పూర్: వేల్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మితేష్‌గౌడ్, భానుప్రకాశ్ అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రాజన్న బుధవారం తెలిపారు. ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. స్కూలులో నిర్వహించిన కార్యక్రమంలో వీరిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పీడీ రాజేందర్ అభినందించారు.

కల్లెడి ప్రభుత్వ పాఠశాల నుంచి..

మాక్లూర్ : మండలంలోని కల్లెడి ప్రభుత్వ పాఠశాలకు చెందిన పి.తేజశ్రీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల విభాగం కబడ్డీ పోటీలకు ఎంపికైంది. దీంతో బుధవారం కల్లెడి ప్రభుత్వ పాఠశాలలో సమావేశం నిర్వహించి తేజశ్రీని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆర్ నాగరాజు, ఉపాధ్యాయ బృందం, వీడీసీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



వేల్పూర్ హైస్కూల్‌లో..



తేజశ్రీని అభినందిస్తున్న సురేందర్, ఉపాధ్యాయులు



గణేశ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం నరేందర్‌రావు

రైతులు మద్దతు ధరను పొందాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీవో శ్రీనివాసరావు, రజిత



ఆలూర్‌లో.. సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్

మాక్లూర్ : కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని రైతులు మద్దతు ధరను పొందాలని డీసీవో శ్రీనివాస్ రావు అన్నారు. మాక్లూర్ సొసైటీ ప్రాంగణంలో బుధవారం సొసైటీ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ బూరోల్ల రజిత అశోక్, డీసీవో శ్రీనివాస్ రావులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో స్వప్న, సీఈవో బి ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి పద్మ, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ రాజేందర్, కృష్ణారావు, అలీం, స్వామి, రైతులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంతో పాటు మచ్చర్ల, దేగాం గ్రామాల్లో బుధవారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, ఏఎంసీ డైరెక్టర్ వైస్ మల్లా రెడ్డి, డైరెక్టర్లు ప్రమోద్, బార్ల సంతోష్ రెడ్డి, ఆరే రాజేశ్వర్, కట్ట నర్సయ్య, వెల్మ నర్సా రెడ్డి, పీ నాగన్న, కే సాయా రెడ్డి, కల్లెం భోజా రెడ్డి, ఇంగు గోవర్దన్, సింగిడి మల్లుబాయి, వీడీసీ అధ్యక్షుడు సూర్య రెడ్డి, సీఈవో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బడా భీమ్‌గల్‌లో ..

కమ్మర్‌పల్లి(భీమ్‌గల్) : భీమ్‌గల్ మండలం బడా భీమ్‌గల్, ఎంబీతండా, రూప్లా తండా పంచాయతీల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో స్నేహ ప్రారంభించారు. సొసైటీ సీఈవో రవి, నాయకులు సురేష్, సాయిబాబా, మోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కోకాలను తొలగించాలని ఆందోళన



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని పంత్ రోడ్‌లో అక్రమంగా నిర్మించిన కోకాలను తొలగించాలంటూ ఓ వ్యాపారి ఆందోళన చేపట్టాడు. బుధవారం అక్రమ కొకాలను తొలగించాలని ఒక వర్గం, ఎప్పటిలాగే కోకాలు అలాగే ఉండాలని మరోవర్గం వారు ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజుతో పాటు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ సంఘటన పరిశీలించి ఇరూ వర్గాలకు నచ్చచెప్పారు.ఈనెల 21 వరకు యజమానులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అప్పటి వరకు ఎటువంటి ఆందోళన చేయద్దని ఎస్‌హెచ్‌వో ఇరువురిని హెచ్చరించారు.

బోధన్‌లో బీసీ కుల సంఘాల జేఏసీ ఏర్పాటు



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని బుధవారం బీసీ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ కులసంఘాల పెద్దలు హాజరై బీసీ కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. బోధన్ బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్‌గా గాండ్ల రవీందర్ యాదవ్, వర్కింగ్ చైర్మన్‌గా మారోజు సుధాకర్ చారి, కో–కన్వీనర్‌గా గుమ్ముల అశోక్ రెడ్డి, అబ్బగోని గంగాధర్ గౌడ్, సిరి వేసు సంతోష్ కుమార్, రాజుల దేవి పవన్ కుమార్, జంగం నర్సింగ్ అప్పా, జి శేఖర్, లక్ష్మణ్ పటేల్, హన్మండ్లు చారీ, బి. అశోక్‌గౌడ్, సంజు పటేల్, అశోక్‌చారీ, శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

సరస్వతి విద్యామందిర్‌లో స్వర్ణప్రాశన

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలోని సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో పుష్యమి నక్షత్రం సందర్భంగా స్వర్ణప్రాశన మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి కమిటీ అధ్యక్షుడు వంశీ కృష్ణ, కార్యదర్శి ప్రసన్న కుమార్, ఉపాధ్యాయులు మంజుల, లత, శైలజ, స్వరూప, ప్రియాంక, మానస, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలి

కమ్మర్‌పల్లి(భీమ్‌గల్) : విద్యాశాఖలో పర్యవేక్షక పోస్టుల్లో ఉపాధ్యాయులను కాకుండా ఇతరులను పర్యవేక్షక అధికారులుగా నియమించాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. శంతన్ డిమాండ్ చేశారు. బుధవారం భీమ్‌గల్ మండలంలోని దేవక్కపేట్, పల్లికొండ, బాచన్‌పల్లి, రహత్ నగర్, పురానీపేట్, కుప్కల్ తదితర పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్ విల్సన్, ఈశ్వర్, జిల్లా కార్యదర్శి షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి

బోధన్/వేల్పూర్/రుద్రూర్/ఆర్మూర్‌టౌన్ : అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకమని బీఎస్పీ జిల్లా ప్రతినిధులు అన్నారు. బోధన్, ఆర్మూర్ పట్టణాల్లో, వేల్పూర్‌లో రుద్రూర్ ఫుడ్‌కాలేజీలో అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా కలాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

రక్తదానం చేసిన వీఆర్‌ఈసీ విద్యార్థులు

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ వద్ద గల విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 80 మంది విద్యార్థులు బుధవారం కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ సంయుక్తంగా వీఆర్‌ఈసీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వీఆర్‌ఈసీ ప్రిన్సిపాల్ గణేష్, డాక్టర్ నరేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.